

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ఇల్లంతకుంట, అక్టోబర్ 24 : మండలంలోని ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ గురువారం పరామర్శించారు. మండలంలోని వల్లంపట్లకు చెందిన ఎరవెల్లి కొమురయ్య, చిలువేరు సంజీవ రెడ్డి, నాయిని వంశీ, కర్ల ఎల్లవ్వ అనారోగ్యంతో మృతి చెందారు. కాగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పండుగ భాస్కర్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయనను పరామర్శించారు. నాయిని వంశీ నాలుగు రోజుల క్రితం, వారి తల్లితండ్రులు గతేడాది ఒక రోజే మృతి చెందగా, వారి చెల్లె అనాథ అయిందని, ఆమేకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, సెస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, నాయకులు కేవియన్ రెడ్డి, జంగిటి రమేశ్, వెంకటనర్సయ్య తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేస్తున్న పోలీసు కుటుంబాలు

రోగాలొచ్చినా సెలవు లేదా..?

సిరిసిల్లలోని 17వ బెటాలియన్ పోలీస్ కుటుంబాల ధర్నా

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ) : 'పోలీసులు ఏమైనా కూలీలా..? ఓ పండుగలేదు.. పబ్బం లేదా..? రోగమొచ్చినా సెలవు ఇవ్వరా' అంటూ 17వ బెటాలియన్‌కు చెందిన పోలీసు కుటుంబాలు రోడ్డెక్కాయి. సిరిసిల్ల పట్టణ శివారులోని సర్దాపూర్‌కు చెందిన బెటాలియన్ పోలీసు కుటుంబాలు గురువారం పెద్ద ఎత్తున తరలి వచ్చి పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పొట్టకూటి కోసం పోలీస్ ఉద్యోగంలో చేరిన తమ భర్తలతో ఉన్నతాధికారులు వెట్టి చాకిరీ చేయిస్తున్నారని ఆరోపించారు. తమ కుటుంబాల సభ్యులు అనారోగ్యం పాలైనా కనీసం సెలవులు కూడా మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భార్యా పిల్లల్ని, తల్లిదండ్రులను చూసుకోకుండా ఇష్టం వచ్చినట్లు డ్యూటీలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్పీ చంద్రశేఖర్ వచ్చి వారికి ఎంత నచ్చజెప్పినా శాంతించలేదు. పోలీసుల భార్యలతోపాటు తల్లులు కూడా డీఎస్పీకి తమ బాధలను మొరపెట్టుకున్నారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా చేస్తున్న పోలీసు కుటుంబాల సభ్యులను స్థానిక పోలీసులు సర్దాపూర్‌లోని బెటాలియన్‌కు తరలించారు.

విద్యార్థులకు లయన్స్ క్లబ్ సైకిళ్లు అందజేత

విద్యార్థులకు సైకిళ్లను అందిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 24 : మండలంలోని పలువురికి లయన్స్‌క్లబ్ పలు రకాల ఉపకరణాలందించి సాయంగా నిలిచింది. బుధవారం రాత్రి క్లబ్ అధ్యక్షుడు కోట సతీశ్ కుమార్ తన వంతుగా సాయం చేశారు. పేద మహిళలకు కుట్టు మిషన్లను, విద్యార్థులకు సైకిళ్లను, కౌలు రైతులకు స్ప్రేయర్ డబ్బాలు అందజేశారు. అలాగే ఇటీవల ఉపాధ్యాయులుగా ఎంపికైన పది మందిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి, పయ్యావుల రామంచంద్రం, నాయిని భాస్కర్‌రెడ్డి, వనం ఎల్లయ్య, బోయిని మహాదేవ్, పెంజర్ల రవి, పల్లి సాంబశివరావు, నాగార్జునరెడ్డి, సాదు వెంకట్‌రెడ్డి, డాక్టర్ అమరేందర్‌రెడ్డి, ముత్యంరెడ్డి, రావుల మల్లారెడ్డి ఉన్నారు.

దివ్యాంగులకు బస్‌పాస్‌ల పంపిణీ

దివ్యాంగులకు బస్‌పాస్‌లను అందజేస్తున్న ఆర్టీసీ అధికారులు

కోనరావుపేట, అక్టోబర్ 24: మండలంలోని వేంకట్రావుపేటలో 25మంది దివ్యాంగులకు డీపీవో బోనాల శ్రీనివాస్ బస్‌పాసులు గురువారం అందజేశారు. బస్‌పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఆర్వో శ్రీనివాస్ యాదవ్, డీపీవో మల్లేశ్, కండక్టర్ సురేశ్, దివ్యాంగుల సంఘం మండలాధ్యక్షుడు లింగయ్య, భూమయ్య పాల్గొన్నారు.

మూగజీవి చికిత్స

వేములవాడ టౌన్, అక్టోబర్ 24: రాజన్న ఆలయ ప్రాంగణంలో నడవలేని స్థితిలో ఉన్న కోతిని చూసి ఈవో వినోద్‌రెడ్డి చలించిపోయారు. వెంటనే వెటర్నరీ డాక్టర్‌ను పిలిపించి వైద్యం చేయించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మస్తాబాద్, అక్టోబర్ 24 : మండలంలోని పలు గ్రామాలకు చెందిన 28 మంది సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా, రూ.15 లక్షల చెక్కులు మంజూరయ్యాయి. కాగా, గురువారం లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు చెక్కులు అందజేశారు. సీఎం సహాయనిధి చెక్కులు రావడానికి కృషి చేసిన విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి, ముస్తాబాద్ మండల మండల నాయకులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామాల్లో బెల్ట్ షాపులను ఎత్తివేయాలి

కోనరావుపేట, అక్టోబర్ 24: గ్రామాల్లో బెల్ట్ షాపులను ఎత్తివేయాలని అఖిల భారత సంఘం మహిళా అధ్యక్షురాలు పూజం విమల డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మహిళా సంఘాల సభ్యులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడారు. ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. ప్రధానంగా మహిళలకు వడ్డీ లేని రుణాల అందజేసి, ఉపాధి పొందేలా చూడాలన్నారు. అలాగే గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని వాటిని తొలగించాలన్నారు.

మాట్లాడుతున్న విమల

తెలంగాణ చౌక్ : విద్యార్థులకు ఆయుధాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్ : విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కమాండెంట్ శ్రీనివాస్‌రావు

అమరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

- ఎస్పీ అఖిల్ మహాజన్
- పోలీస్‌స్టేషన్లలో ఓపెన్ హౌస్

వేములవాడ రూరల్ : మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

ఇల్లంతకుంట: ఆయుధాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్

తెలంగాణ చౌక్, అక్టోబర్ 24 : పోలీస్ అమరుల త్యాగాలు స్ఫూర్తిదాయకమని ఎస్పీ అఖిల్ మహాజన్ కొనియాడారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం సిరిసిల్ల పట్టణంలోని టౌన్ పోలీస్‌స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్‌హౌస్ నిర్వహించి, అవగాహన కల్పించారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా వారి త్యాగాలను స్మరిస్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనిలో పోలీస్‌శాఖ చట్టాలు, కేసులు, నేరాల నియంత్రణ, డాగ్, బాంబ్, ఫింగర్ ప్రింట్ డివైస్, రోడ్డు నిబంధనలు, షీటీం, సైబర్‌నేరాలు, పోలీస్ శాఖ ఉపయోగిస్తున్న ఆయుధాల పనితీరుపై వివరించారు. విద్యతో పాటుగా సమాజంలో జరుగుతున్న పరిమాణాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐ కృష్ణ, ఆర్ఐలు యాదగిరి, రమేశ్, మధుకర్ ఉన్నారు.

తెలంగాణ చౌక్, అక్టోబర్ 24 : 17వ బెటాలియన్‌లో ఓపెన్‌హౌస్ కమాండెంట్ శ్రీ నివాస్‌రావు నిర్వహించారు. విద్యార్థులకు ఆయుధాలపై, కమ్యూనికేషన్ పరికరాలపై అవగాహన కల్పించారు. పెద్దూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలు విద్యార్థులు పాల్గొని ఆసక్తిగా తిలకించారు. అసిస్టెంట్ కమాండెంట్ సాంబశివరావు, ఉదయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

వేములవాడ, అక్టోబర్ 24 : వేములవాడ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని విద్యార్థులకు ఓపెన్ హౌస్ పట్టణ సీఐ వీరప్రసాద్ నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

వేములవాడ రూరల్, అక్టోబర్ 24: వేములవాడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్‌హౌస్‌పై సీఐ శ్రీనివాస్ అవగాహన కల్పించారు. పోలీస్‌స్టేషన్ పనితీరుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మారుతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట, అక్టోబర్ 24 : ఇల్లంతకుంట పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ విద్యార్థులకు ఆయుధాలపై అవగాహన కల్పించారు.

కోనరావుపేట, అక్టోబర్ 24 : మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఓపెన్‌హౌస్ ఇన్‌చార్జి ఎస్ఐ కిరణ్‌కుమార్ నిర్వహించారు. విద్యార్థులు వ్యసనాలకు బానిసకాకుండా మంచి భవిష్యత్‌ను నిర్మించుకోవాలని సూచించారు.

చందుర్తి,అక్టోబర్ 24: చందుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు విధులు, ఎఫ్ఐఆర్ నమోదు, ఆయుధాల వినియోగం తదితర వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వో విధులు, రిసెప్షన్‌లో సిబ్బంది విధులు, లాకప్ గది తదితర వాటిపై విద్యార్థులకు చూపించారు.

వీర్నపల్లి, అక్టోబర్24: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ఎస్ఐ ఎల్లాగౌడ్ పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ వ్యవస్థ, ఆయుధాలు, రికార్డులు, పోలీస్ సిబ్బంది విధులపై వివరించారు. సైబర్ మోసాలు, మత్తు పదార్థాలతో కలిగే అనార్థలపై అవగాహన కల్పించారు.

వేములవాడ: ఓపెన్ హౌస్‌లో విద్యార్థులకు వివరిస్తున్న పట్టణ సీఐ వీరప్రసాద్

ఆర్ఎంపీ కూతురికి ఎంబీబీఎస్ సీటు

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 24 : ఆర్ఎంపీగా వైద్య సేవలందిస్తున్న తండ్రిని చూసి తాను కూడా డాక్టర్ కావాలనుకున్నది ఓ యువతి. ఆ దిశగా అడుగులు వేసి, ఎంబీబీఎస్ సీటును సాధించి ఆదర్శంగా నిలిచింది. నారాయణపూర్‌కు చెందిన పాముల శ్రీనివాస్, లత దంపతుల కూతురు పావని. తండ్రి 25 ఏండ్ల నుంచి ఆర్ఎంపీగా గ్రామంలో వైద్య సేవలందిస్తుండడం, సోదరుడు పవన్‌సాయి సైతం ఎంబీబీఎస్ చేస్తుండడం చూసి తాను కూడా డాక్టర్ కావాలనుకున్నది. కష్టపడి చదివింది. ఇప్పుడు ఎంబీబీఎస్ సీటు సాధించింది. దీంతో ఆ తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినిని గ్రామస్తులు అభినందిస్తున్నారు.

పాముల పావని

ఏఎంసీ చైర్‌పర్సన్‌కు సన్మానం

మస్తాబాద్, అక్టోబర్ 24 : మండల కేంద్రంలోని ఏఎంఆర్ గార్డెన్‌లో మాల ఐక్యవేదిక మండల కమిటీ అధ్యక్షుడు జంగ భూమరాజు, జిల్లా నాయకుడు శివరాజ్యం ఆధ్వర్యంలో నూతనంగా నియామకమైన పోతగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తలారీ రాణి దంపతులను సన్మానిం చారు. మాల ఐక్యవేదిక జిల్లా నాయకులు మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సెస్ సిబ్బంది ఔదార్యం

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 24 : వెంకటాపూర్‌కు చెందిన మహ్మద్ బీబీ పేదరికం తో ఇబ్బందులు పడుతున్న తీరును చూసి చలించిన సెస్ సిబ్బంది బుధవా రం నిత్యావసరాలు, నగదును అంద జేశారు. ఈ కార్యక్రమంలో సెస్ ఏఈ పృథ్వీ, డైరెక్టర్ కృష్ణహరి ఉన్నారు.

తాళం వేసిన నాలుగు ఇండ్లలో చోరీ

గంభీరావుపేట, అక్టోబర్ 24 : మల్లారెడ్డిపేటలో తాళం వేసిన నాలుగు ఇండ్లలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన పోషనవేని లక్ష్మి, పాతూరి మల్లారెడ్డి, మేకల లక్ష్మి, పోషనవేని మల్లేశం కుటుంబసభ్యులు తమ ఇండ్లకు తాళాలు వేసి, ఇతర గ్రామాల్లో బంధువుల ఇంటికి వెళ్లారు. ఇదే అదునుగా గుర్తించిన గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగులగొట్టి దొంగతనం చేశారు. లక్ష్మి తన ఇంట్లో బీరువాలోని అర తులం బంగారు చైను, 15 తులాల వెండి గొలుసులు ఎత్తుకెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిగతా వారి వివరాలు తెలియాల్సి ఉన్నది.

రాజన్న హుండీ లెక్కింపు

వేములవాడ టౌన్, అక్టోబర్ 24 : రాజన్న హుండీ ఆదాయం రూ. కోటి 46 లక్షల 16 వేల 253 సమకూరినట్లు ఆలయ ఈవో వినోద్‌రెడ్డి వెల్లడించారు. గురువారం రాజన్న ఆలయ ఓపెన్‌స్లాబ్‌పై నిర్వహించిన హుండీ లెక్కింపులో 211 గ్రాముల బంగారం, 9 కిలోల 900 గ్రాముల వెండి సమకూరినట్లు తెలిపారు. ఈ ఆదాయం 30 రోజులది మాత్రమేనని వెల్లడించారు. హుండీ లెక్కింపులో ఆలయ ఏఈవోలు, పర్యవేక్షకులు, ఆలయ ఇన్‌స్పెక్టర్స్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, 400 మంది రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

ఏడో రోజుకు చేరిన మాజీ సర్పంచ్‌ల దీక్ష

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 24 : పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్‌ల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారంతో 7వ రోజుకు చేరుకున్నది. జిల్లా కార్యవర్గంతో పాటు ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి మండల సర్పంచ్‌లు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ బిల్లుల విషయంలో ప్రభుత్వం రాజకీయం చేయడం బాధాకరమన్నారు. గత ప్రభుత్వం ఇవ్వలేదని ప్రస్తుత ప్రభుత్వం అనడం బాధాకరమన్నారు. గంభీరావుపేట ఏఎంసీ మాజీ చైర్మన్ సుతారి సంపూర్ణ, నాయి బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి తంగళ్లపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌ల జేఏసీ జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి కరుణాకర్ ఉన్నారు.

డిజిటల్ సేవ కామన్ సర్వీసెస్‌ను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

డిజిటల్ సేవ సర్వీసెస్ ప్రారంభం

వేములవాడ రూరల్, అక్టోబర్ 24 : వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపెల్లిలో డిజిటల్ సేవ కామన్ సర్వీసెస్‌ను బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉపాధి రంగంలో రాణించాలన్నారు. యువత తమకు నచ్చిన రంగంలోకి అడుగుపెట్టి ఉన్నత స్థానంలో ఉండాలని సూచించారు. అనంతరం డిజిటల్ సేవను ప్రారంభించారు. అలాగే నందికమాన్ వద్ద టీ స్టాల్‌ను పలువురు నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీలం శేఖర్, వాసాల శ్రీనివాస్, రాజేందర్, జడల చిన్నశ్రీనివాస్, తిరుపతి, నాగరాజు, శ్రీనివాస్, అక్రమ్, నజీం, పాషా, షాహీద్‌పాషా, నాంపెల్లి, మల్లేశం, అనిల్, దేవరాజు పాల్గొన్నారు.

కులగణనతో బీసీలకు సామాజిక న్యాయం

గంభీరావుపేట, అక్టోబర్ 24 : రాష్ట్రంలో చేపట్టనున్న కులగణతో బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్వ హన్మాండ్లు తెలిపారు. రాజుపేటలో గురువారం బీసీ సంఘ నేతలతో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. గ్రామానికి చెందిన అల్లె రాజం ఏఎంసీ డైరెక్టర్‌ను వారు శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కులగణతో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు న్యాయం దక్కతుందదన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు నారాయణ, చంద్రం, లక్ష్మణ్, రాజయ్య పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 24 : బొప్పాపూర్ జ్ఞానదీప్ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని కరస్పాండెంట్ మిట్టపల్లి లక్ష్మీనారాయణ తెలిపారు. రాష్ట్రస్థాయి వాలీబాల్ అండర్-17 విభాగంలో ఐ గణేశ్, కరీంనగర్ జోనల్ స్థాయి కబడ్డీ అండర్-17 విభాగంలో ఈ నవనీత్, కోకోలో జీ భానుప్రసాద్, అండర్-14 కోకో విభాగంలో సీహెచ్ నవనీత్, కబడ్డీ అండర్-14 బాలికల విభాగంలో బీ తన్విక, వాలీబాల్ అండర్-14 విభాగంలో ఎంపికయ్యారని చెప్పారు. లాంగ్ జంప్ జిల్లా స్థాయి రెండో స్థానాన్ని సీహెచ్ రవిప్రకాశ్ కైవసం చేసుకున్నాడని తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈవో జీ కృష్ణహరి విద్యార్థులను అభినందించారు.

గాలికుంటు నివారణ టీకాలు

ఇల్లంతకుంట, అక్టోబర్ 24 : మండలంలోని వంతడుపులలో గురువారం పశువుల కు గాలికుంటు నివారణ టీకాల క్యాంపు నిర్వహించగా, జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి పరిశీలించారు. రైతులు తమ పశువులకు టీకాలు వేయించాలన్నారు. మండల పశు వైద్యాధికారి పూర్ణచంద్రిక పాల్గొన్నారు.

ప్రత్యేకంగా బస్సులను నడిపించాలి

ముస్తాబాద్, అక్టోబర్ 24 : ఆర్టీసీ అధికారులు విద్యార్థులు విద్యా సంస్థల వేళలకు అనుగుణంగా ప్రత్యేకంగా బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులను భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ కోరారు. పుట్‌బోర్డుపై ప్రయాణం చేస్తూ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రాష్ట్రంలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం చాలా సంతోషకరమన్నారు. దీంతో పాటు ప్రయాణిస్తున్న రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచితే ప్రజలకు, విద్యార్థులకు ఇబ్బందులు ఉండవన్నారు. రద్దీని దృష్టిలో పెట్టుకొని నూతన బస్సులను డిపోలకు కేటాయించాలని కోరారు.

ఆటో డ్రైవర్ కుటుంబానికి సాయం

చందుర్తి, అక్టోబర్ 24 : ఎన్గల్‌కు చెందిన నిరుపేద ఆటో డ్రైవర్ వాసం ప్రసాద్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. దీంతో తోటి స్నేహితులకు బాధిత కుటుంబానికి గురువారం ₹12వేలు అందజేశారు. మాజీ ఉప సర్పంచ్ జనార్దన్ ఆధ్వర్యంలో సాయం అందజేశారు.

వేదవిధ్వన్మహాసభకు తరలివెళ్లిన విద్యార్థులు

వేదవిధ్వన్మహాసభకు తరలివెళ్తున్న వేదపాఠశాల విద్యార్థులు

వేములవాడ టౌన్, అక్టోబర్ 24: జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఖమ్మంలో రామాంజనేయ స్వామి ఆలయంలో ఐదు రోజుల పాటు నిర్వహించే వేద విధ్వన్మహాసభలకు రాజన్న ఆలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేదపాఠశాల విద్యార్థులు తరలివెళ్లారు. 26 మంది ఇక్కడ వేద విద్యనభ్యసించే వేదపాఠశాల విద్యార్థులు ఖమ్మం వెళ్లినట్లు తెలిపారు. అక్కడ వేద పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

తహసీల్దార్‌ను కలిసిన రేషన్ డీలర్లు, నాయకులు

తహసీల్దార్‌కు పుష్పగుచ్ఛాన్ని ఇస్తున్న రేషన్ డీలర్లు

బోయినపల్లి, అక్టోబర్ 24 : బోయినపల్లి నూతన తహసీల్దార్ బాధ్యతలు చేపట్టిన నారాయణరెడ్డిని గురువారం మండల రేషన్ డీలర్ల సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం ఆయనకు స్వీట్ తినిపించి కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో ఎంత మంది రేషన్ డీలర్లు, ఏఏ గ్రామాల్లో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. రేషన్ డీలర్లకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన వారిని కోరారు. రేషన్ డీలర్లు ప్రజాపంపిణీలో ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు ఎర్ర నర్సయ్య, ఉపాధ్యక్షుడు డబ్బు వెంకట్ రెడ్డి, రాజయ్య, పర్లపల్లి అంజయ్య, మధు, సుభాష్, సురేశ్ బాబు, శకుంతల, రాజేశ్వరి, భాస్కర్, తదితరులున్నారు.

తహసీల్దార్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

బోయినపల్లి తహసీల్దార్ భాద్యతలు చేపట్టి విధుల్లో చేరిన తహసీల్దార్ నారాయణ రెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు లక్ష్మీరాజం, తిరుపతిరెడ్డి, కనుకయ్య, చిన్న అంజయ్య ఉన్నారు.

వరి వంగడాలపై రైతులకు అవగాహన

వరిని పరిశీలిస్తున్న ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త మదన్ మోహన్

ఇల్లంతకుంట, అక్టోబర్ 24 : మండలంలోని పొత్తూరులో వరి పంటలను క్షేత్రస్థాయిలో జిల్లా ఏరువాక కేం ద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి గురువారం రైతులతో కలిసి పరిశీలించి, చిరు సంచి దళలో ఉన్న వండగాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పొత్తూరు గ్రామ రైతులు సాగు చేస్తున్న చిరు సంచి దళలో ఉన్న వరి వంగడాలైన జేజీఎల్ 28639, ఆర్ఎన్ఆర్ 31479, డబ్ల్యూజీఎల్ 1537, డబ్ల్యూజీఎల్ 1380, ఆర్ఎన్ఆర్ 35008, కేఎన్ఎం 12368 రకాల వరి పైర్లను పరిశీలించారు. ఈ వంగడాలను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయ పరిధిలో పరిశోధనలు జరిపి వాటిపై రైతులకు అవగాహన కల్పించామన్నారు. వరి వంగడాలు వాటి లక్షణాలపై రైతులకు అవగాహన కల్పించామన్నారు. అవగాహన కల్పించిన వారిలో వరంగల్ శాస్త్రవేత్త సతీష్ చంద్ర, వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త హెడ్ డాక్టర్ శ్రీధర్ సిద్ధి, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, పొలాస, జగిత్యాల శాస్త్రవేత్తలు శ్రీనివాస్, డాక్టర్ గొన్యానాయక్, డాక్టర్ మధుకర్, వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ సీనియర్ శాస్త్రవేత్త విజయ భాస్కర్, జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త మదన్ మోహన్ రెడ్డి, కరీంనగర్ శాస్త్రవేత్త రాజేంద్ర ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి సురేశ్ రెడ్డి, ఏఈవో లలిత పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

గంభీరావుపేట, అక్టోబర్ 24 : మండలంలోని దేశాయిపేటకు చెందిన జక్కుల సుమలత అదృశ్యమైంది. సుమలత తన భర్త రాజుతో కలిసి గురువారం దేశాయిపేట నుంచి గంభీరావుపేట ఓ బ్యాంకుకు వచ్చారు. కానీ, బ్యాంక్ పాసుబుక్ తేవడం మరిచి, మళ్లీ భర్త ఇంటికి వెళ్లాడు. సుమలతను బ్యాంకు వద్దే ఉంచగా, తిరిగి ఆయన వచ్చేసరికి బ్యాంకు వద్ద భార్య కనిపించకుండా పోయే సరికి ఆందోళన చెందాడు. సాయంత్రం వరకు వెతికినా ఆచూకీ తెలియక పోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

మాన్వాడ వాగును పరిశీలించిన మైనింగ్ ఏడీ

బోయినపల్లి, అక్టోబర్ 24: మండలంలోని మాన్వాడ వాగును మైనింగ్ ఏడీ క్రాంతికుమార్ పరిశీలించారు. మాన్వాడ వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని గ్రామస్తులు ఫిర్యాదు చేయగా, ఆయన క్షేత్ర స్థాయిలో విచారణ జరిపారు. వాగులో అమర్చుకున్న మోటర్ల చుట్టూ అక్రమార్కులు ఇసుక తరలిస్తున్నారని ఫిర్యాదు చేయడంతో పరిశీలించారు. ఆయన వెంట ఆర్ఐ బాలయ్య ఉన్నారు.

పారిశుధ్య కార్మికురాలు మృతి

కోనరావుపేట, అక్టోబర్ 24: మండలంలోని వట్టిమల్ల గ్రామానికి పారిశుధ్య కార్మికురాలు భూంపెల్లి పోశవ్వ (62) ఆనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం కరీంనగర్‌లోని ఓ దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందింది. సుమారు 35 ఏండ్ల పాటు పంచాయతీ కార్మికురాలిగా పని చేసి సేవలందించిన పోశవ్వ మృతిచెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుక